ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

జాతీయ వార్తలు

తేదీ : 16-10.2025 సమయం : 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ మధ్యాహ్నం ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలులో దాదాపు 13 వేల 430 కోట్ల రూపాయల విలువైన బహుళ అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారు.
2. సీబీఐ ఏర్పాటు చేసిన ప్రత్యేక సదస్సును కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈ రోజు న్యూఢిల్లీలో ప్రారంభించారు.
3. ఉగ్రవాదం, ఆర్థిక అస్థిరత, వాతావరణ మార్పుల సవాళ్లను ఎదుర్కోవడానికి దేశాల మధ్య సహకారాన్ని పెంచుకోవాలని విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్ అన్నారు.
4. ఈజిప్టు విదేశాంగ మంత్రి బదర్ అబ్దేలట్టి - భారత్ లో రెండు రోజుల పర్యటన నిమిత్తం ఈ రోజు న్యూఢిల్లీ చేరుకున్నారు.

---------------------------

**PM-ANDHRA PRADESH**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ మధ్యాహ్నం ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలులో దాదాపు 13 వేల 430 కోట్ల రూపాయల విలువైన బహుళ అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారు. ఈ ప్రాజెక్టుల్లో పరిశ్రమ, విద్యుత్, రోడ్లు, రైల్వేలు, రక్షణ రంగ తయారీ, పెట్రోలియం, సహజ వాయువు వంటి కీలక రంగాలు ఉన్నాయి. అనంతరం జరిగే బహిరంగ సభలో నరేంద్ర మోదీ ప్రసంగిస్తారు. ప్రధానమంత్రి ఈ ఉదయం ఆంధ్రప్రదేశ్ లోని కర్నూల్ కు చేరుకున్నారు. గవర్నర్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి ఎన్ చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నరేంద్ర మోదీకి స్వాగతం పలికారు.

నంద్యాల జిల్లాలోని శ్రీశైలం శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్ల దేవస్థానంలో ప్రధానమంత్రి

ప్రత్యేక పూజలు చేస్తారు. శివాజీ స్ఫూర్తి కేంద్రాన్ని కూడా నరేంద్ర మోద సందర్శిస్తారు.

**NSD**

-------------------------

**SHAH - EXTRADITION CONFERENCE**

పరారీలో ఉన్న వారిని తిరిగి దేశానికి రప్పించటం పై సీబీఐ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సదస్సును కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈ రోజు న్యూఢిల్లీలో ప్రారంభించారు. రెండు రోజుల పాటు జరిగే ఈ సదస్సును కేంద్ర ధర్యాప్తు సంస్థ నిర్వహిస్తోంది. ఈ సమావేశంలో, వివిధ కేంద్ర, రాష్ట్రాల సీనియర్ పోలీసు అధికారులు, విదేశాంగ మంత్రిత్వ శాఖ పాల్గొంటుంది. అంతర్జాతీయ పోలీసుల సహకారం అంశాలను చర్చించి, భారత్ నుంచి పారిపోయిన వారిని గుర్తించి తిరిగి వెనక్కి తీసుకువచ్చి న్యాయ విచారణను ఎదుర్కొనేలా చేయడానికి వ్యూహాలను రూపొందిస్తారు. అధికారిక, అనధికారిక మార్గాలను సమర్థవంతంగా వినియోగించి విదేశాల సహకారం కోరడం, పారిపోయిన నేరస్థులను గుర్తించడానికి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం, వ్యూహాత్మక విధానాలను అభివృద్ధి చేయడం వంటి అనేక అంశాలను ఈ సమావేశంలో చర్చించనున్నట్లు హోంమంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది.

**NSD**

-------------------------

**VP - BRAZIL VP**

మన దేశంలో మూడు రోజుల పర్యటనలో ఉన్న బ్రెజిల్ ఉపాధ్యక్షుడు గెరాల్డో ఈ రోజు న్యూఢిల్లీలో ఉప రాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్‌ను కలిశారు.

ఈ మధ్యాహ్నం వాణిజ్యం, పరిశ్రమల మంత్రి పియూష్ గోయల్‌తో సమావేశం అవుతారు. ద్వైపాక్షిక వాణిజ్యం, పెట్టుబడుల సమీక్ష, కొత్త ప్రాధాన్యత రంగాల గుర్తింపు, బహుముఖ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడానికి బ్రెజిల్ ఉపాధ్యక్షుడి పర్యటన దోహదపడుతుంది. దక్షిణ అమెరికాలో భారత్ కు బ్రెజిల్ అతిపెద్ద వాణిజ్య భాగస్వామి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇటీవల బ్రెజిల్ పర్యటన సందర్భంగా, వాణిజ్యం, పెట్టుబడుల ప్రోత్సాహకానికి మంత్రిత్వ స్థాయి సమీక్షా యంత్రాంగాన్ని ఏర్పాటు చేయడానికి రెండు దేశాలు

అంగీకరించాయి, రానున్న ఐదు సంవత్సరాలలో ద్వైపాక్షిక వాణిజ్యం 20 బిలియన్ డాలర్లకు పెంచాలని ఇరువురు నాయకులు అంగీకరించారు.

**NSD**

-------------------------

**JAISHANKAR-UNTCC**

ఉగ్రవాదం, ఆర్థిక అస్థిరత, వాతావరణ మార్పుల సవాళ్లను ఎదుర్కోవడానికి దేశాల మధ్య సహకారాన్ని పెంచుకోవాలని విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్ అన్నారు. ఈ సవాళ్లు ఒకదానికొకటి అనుసంధానించబడి ఉంటాయని అన్నారు. న్యూఢిల్లీలో జరిగిన ఐక్యరాజ్యసమితి దళాల సహకార దేశాల అధిపతుల సమావేశంలో ప్రసంగిస్తూ మంత్రి ఈ విషయం చెప్పారు.

అన్ని సమాజాలకు, ప్రజలకు, న్యాయం, గౌరవం, అవకాశాల కల్పనకు, వారి శ్రేయస్సుకు కృషి చేస్తుందని డాక్టర్ జైశంకర్ అన్నారు. ప్రపంచాన్ని ఒకే వసుధైక కుటుంబంగా శాంతిని కాపాడే విధానాన్ని అవలంభిస్తుందని అన్నారు. బహుళపక్ష, భాగస్వామ్య విధానాలపై భారత్ కు నమ్మకం ఉందని పేర్కొన్నారు.

**S/B JAISHANKAR**

**NSD**

-------------------------

**SHAH - RAISING DAY NSG**

NSG వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా జాతీయ భద్రతా దళ సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. ధైర్యం, త్యాగంతో దేశానికి భద్రత కల్పించడం ద్వారా పోరాట నైపుణ్యంలో NSG ఉత్తమ ప్రమాణాలను నెలకొల్పిందని అమిత్ షా పేర్కొన్నారు. దేశం పట్ల తమ నిబద్ధతను నెరవేర్చుకుంటూ అత్యున్నత త్యాగం చేసిన అమరవీరులకు కూడా ఆయన నివాళులర్పించారు.

**NSD**

-------------------------

**DAY FM EGYPT-VISIT**

ఈజిప్టు విదేశాంగ మంత్రి బదర్ అబ్దేలట్టి భారత్ లో రెండు రోజుల పర్యటన నిమిత్తం ఈ రోజు

న్యూఢిల్లీ చేరుకున్నారు. విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ మాట్లాడుతూ.... తొలి భారత్-ఈజిప్ట్ వ్యూహాత్మక సంభాషణకు అబ్దేలట్టి హాజరవుతారని చెప్పారు. ఈ పర్యటన రెండు దేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం అమలు పురోగతిని సమీక్షించడానికి, ప్రాంతీయ, అంతర్జాతీయ సమస్యలపై అభిప్రాయాలను పంచుకోవడానికి ఒక అవకాశం ఏర్పరుస్తుందని అన్నారు.

రెండు రోజుల పర్యటనలో అబ్దేలట్టి విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్, వాణిజ్య పరిశ్రమల శాఖ మంత్రి పియూష్ గోయల్‌తో చర్చలు జరుపుతారు. అబ్దేలట్టి, ప్రధానమంత్రి నరేంద్ర మోడీని కూడా కలుస్తారు.

**NSD**

-------------------------

**INDIA-BRAZIL**

భారత్, బ్రెజిల్ వ్యూహాత్మక భాగస్వామ్యం పరస్పర గౌరవం, ఉమ్మడి విలువలపై ఆధారపడ్డాయని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. నిన్న సాయంత్రం న్యూఢిల్లీలో బ్రెజిల్ ఉపాధ్యక్షుడు గెరాల్డో ఆల్క్మిన్, రక్షణ మంత్రి జోస్ ముసియో మోంటెరో ఫిల్హోతో సమావేశమ్యారు. ఈ సందర్భంగా రాజ్ నాథ్ సింగ్ మాట్లాడుతూ... అంతర్జాతీయ శాంతి భద్రతను మరింతగా పెంపొందించడానికి రెండు దేశాల మధ్య రక్షణ, భద్రతా భాగస్వామ్యం దోహదపడుతుందని అన్నారు. రెండు దేశాల మధ్య సహకారంలోని ఐదు స్తంభాలలో ఒకటైనా రక్షణ, భద్రతా సహకారానికి అధిక ప్రాధాన్యత ఉందని అన్నారు. అంతర్జాతీయ పాలన, ఆర్థిక నిర్మాణంలో పెద్ద పాత్ర పోషించాలనే ఉమ్మడి ఆసక్తులు భారత్, బ్రెజిల్ కు ఉన్నాయని అన్నారు.

**S/B RAJNADH SINGH**

**NSD**

-------------------------

**SRI LANKAN PM - INDIA**

శ్రీలంక ప్రధానమంత్రి హరిణి అమరసూర్య రెండు రోజుల అధికారిక పర్యటన నిమిత్తం ఈరోజు భారత్ కు రానున్నారు. పదవీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఆమె తొలిసారి ఈ పర్యటనకు

వస్తున్నారు. అమరసూర్య సీనియర్ రాజకీయ నాయకులతో సమావేశమై కీలక ద్వైపాక్షిక సమస్యలు, బహుళ రంగాలలో సహకారాన్ని బలోపేతం చేయడానికి గల మార్గాలను చర్చించనున్నారు. తమ పర్యటన సందర్భంగా శ్రీలంక ప్రధానమంత్రి ఒక ప్రైవేట్ టీవీ ఛానల్ నిర్వహించే శిఖరాగ్ర సమావేశంలో కీలక ప్రసంగం చేస్తారు. శ్రీలంకలో విద్యా శాఖను కూడా నిర్వహిస్తున్న అమరసూర్య విద్య, ఆవిష్కరణ, సాంకేతికతలో సహకారాలను అన్వేషించడానికి IIT ఢిల్లీ, NITI ఆయోగ్‌లను సందర్శిస్తారు.

**NSD**

-------------------------

**BS DP-I 16.10.2025**

**DAY PM-ANDHRA PRADESH**

Prime Minister Narendra Modi will inaugurate multiple development projects worth around 13 thousand 430 crore rupees in Kurnool, Andhra Pradesh this afternoon. Mr. Modi has reached Andhra Pradesh this morning. Chief Minister N Chandrababu Naidu welcomed PM Modi. Governor S. Abdul Nazeer and State Minister Nara Lokesh were also present.

These projects span across key sectors including industry, power transmission, roads, railways, defence manufacturing, and petroleum and natural gas. Mr Modi will also address a public gathering on the occasion. Prime Minister will also perform Pooja and Darshan at Sri Bhramaramba Mallikarjuna Swamy Varla Devasthanam, Srisailam in Nandyal district. He will also visit Sree Shivaji Spoorthi Kendra in Srisailam.

**BHUPENDRA/1058**

**BS DP-I**
**16-10-2025**
**VP - BRAZIL VP**

Brazilian Vice President Geraldo Alckmin today met Vice President CP Radhakrishnan at the Vice President's Enclave in New Delhi. Mr. Alckmin is

on a three day visit to India.

During his visit, he will also hold Trade Ministerial Review Meeting with commerce and Industry Minister Piyush Goyal this afternoon. The visit of Brazilian Vice President will provide an opportunity to review bilateral trade and investment, identify new priority sectors, and further strengthen the multifaceted Strategic Partnership. Brazil is the largest trade partner of India in South America. During the recent visit of Prime Minister Narendra Modi to Brazil, the leaders agreed to establish a Ministerial-level Review Mechanism to foster trade and investment, and set a bilateral trade target of 20 billion dollars in the next five years.

**<><>PRIYA/DIPENDRA/1059**

**BS DP-I 15.10.2025**

**DAY. SHAH- EXTRADITION CONFERENCE**

Home Minister Amit Shah today inaugurated Extradition of Fugitives- Challenges and Strategies' conference in New Delhi. The two day conference is being organized by the Central Bureau of Investigation. During the conference, senior police officers from various Central and State Police agencies will participate to discuss the issues of International Police Cooperation and devise strategies to locate and bring back fugitives to face criminal justice in India.

**SHIVANG/SUPARNA/ 1947 HRS**

**BS DP-1 16.10.2025**

**JAISHANKAR-UNTCC**

External Affairs Minister Dr S Jaishankar has stressed on enhanced cooperation among nations to deal with the challenges posed by terrorism, economic instability and climate change. He said, these challenges are interconnected, and they transcend national borders. He emphasized on more cooperative approach, transcending the competitive aspects of international politics. The Minister said this while addressing the United Nations Troop Contributing Countries Chiefs' Conclave in New Delhi.

Dr Jaishankar said that the country has consistently advocated for

Justice, Dignity, Opportunity and Prosperity for all society and people. He said, India approaches peacekeeping as a civilizational ethos and sees the world as one family. He also highlighted the country's faith in multilateralism and international partnerships.

**(BYTE- S JAISHANKAR)**

**<><>BHANU/PH/AMAN/1045**

**BS DP-1 16.10.2025**

**DAY FM EGYPT-VISIT**

Foreign Minister of Egypt Badr Abdelatty has arrived in New Delhi today on a two day visit. Ministry of External Affairs Spokesperson Randhir Jaiswal said that Mr Adelatty will attend the first India-Egypt Strategic Dialogue. He said, this visit is an opportunity to review progress in implementation of Strategic Partnership and exchange views on regional and global issues between the two nations.

During his two day visit, Mr. Adelatty will hold talks with the External Affairs Minister Dr S. Jaishankar and Commerce and Industry Minister Piyush Goyal. He will also call upon Prime Minister Narendra Modi.

**<><>AMAN/ROHAN/1010**

**SHUKLA DP-1 16.10.2025**

**SHAH - RAISING DAY NSG**

Union Home Minister Amit Shah has greeted National Security Guard personnel on the NSG Raising Day today. In a social media post, Mr. Shah extended greetings and said that NSG has set the gold standard in combat excellence by securing the nation with unwavering valiance and sacrifice. He also saluted the martyrs who made the supreme sacrifice while fulfilling their commitment to the country.

**ADITYA/AMAN/0930**

**SRI LANKAN PM - INDIA**

Sri Lankan Prime Minister Harini Amarasuriya will arrive in India today

on a two-day official visit, marking her first trip to the country since assuming office. Ms Amarasuriya is scheduled to meet senior political leaders to discuss key bilateral issues and avenues for strengthening cooperation in multiple sectors. During her visit, the Sri Lankan Prime Minister will deliver the keynote address at a summit organised by a private TV channel. Ms Amarasuriya, who also holds the Education portfolio in Sri Lanka, will visit IIT Delhi and NITI Aayog to explore collaborations in education, innovation, and technology. A distinguished alumna of Hindu College, University of Delhi, she will also visit her alma mater. In addition, the Sri Lankan leader will attend a business event aimed at strengthening trade and commercial linkages between the two nations.

**INDIA-BRAZIL**

Defence Minister Rajnath Singh has said that India and Brazil enjoy strategic partnership built upon mutual respect and shared values. Holding a meeting with Vice President of Brazil Geraldo Alckmin and Defence Minister of Brazil José Múcio Monteiro Filho in New Delhi this evening, Mr Singh said, the defence and security partnership can contribute to furthering international peace and security. He said, leaders of both nations have jointly prioritised defence and security cooperation as one of the five pillars of cooperation. Mr Singh said, as two large democracies and growing major economies, India and Brazil have common interests and aspirations to play a larger role in international governance and economic architecture. He said, therefore, the defence and security partnership, can contribute in furthering international peace and security, safeguarding multilateralism in global affairs and in preserving the principles of sovereignty and territorial integrity of nation-states.

Brazilian Vice President Geraldo Alckmin said, India and Brazil have a long standing relationship of trust and partnership. He informed that President of Brazil Luiz Inacio Lula da Silva will visit India next year.

Defence Minister of Brazil José Múcio Monteiro Filho said, the recent memorandum of understanding on the defence industry is currently in the process of being signed, which seeks to expand collaboration in the development, production and trade of defence products. He said, the Brazil-India defence industry dialogue, scheduled to take place in the city of Santos between 24th and 28th of next month will be another opportunity to consolidate and expand this exchange, approaching or

putting the industry bases in the area of defence together and promoting partnerships in research, maintenance and co-production.
Mr Filho said, countries share essential values such as respect for democracy, commitment to multilateralism.